# నేడు 1000.. రేపు 400లే.!



బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సంబండ వర్గాలు హర్షం
మళ్లీ సారును ఆశీర్వదిస్తామని ముక్తకంఠంతో హామీ

గ్యాస్ సిలిండర్ భారం దిగనుంది ❖ సబ్సిడీ సిలిండర్ సంతోషం తెచ్చింది..

**ఇటు ఆరోగ్య బీమా.. అటు సిలిండర్ సబ్సిడీతో ధీమా పెరిగింది. గ్యాస్ అనే గుదిబండ భారం దిగింది.. సబ్సిడీ సిలిండర్ సంతోషం తెచ్చింది.. సంసారాన్ని నెట్టుకు రావడంలో మహిళలకు సగం భారం తీరినట్లేనని సకల జనులు బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నాడి తెలుసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.400లకే సబ్సిడీ కింద సిలిండర్‌ను ఇస్తామని ప్రకటించడం నిరుపేదలకు ఎంతో ఉపశమనం లాంటిదన్నారు. మహిళల కష్టాలను తీర్చిన పెద్ద సారుకు మహిళా లోకం రుణపడి ఉంటుంది. మన స్వగల్ల సర్కారును మళ్లీ గెలిపిస్తామని మహిళలు పేర్కొంటున్నారు.**

## తీరనున్న పేదల అవస్థలు



పేద ప్రజలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఎంతో మేలు చేసేలా ఉంది. గతంలో గ్యాస్ సిలిండర్ రేటు దాదాపు 1000 ఉండేది. మధ్య తరగతి బాధలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ 400కే సబ్సిడీతో గ్యాస్ సిలిండర్ ఇస్తానని ప్రకటన చేయడం చాలా సంతోషం. మధ్య తరగతి, పేదలు పడుతున్న అవస్థలు తీరనున్నాయి. గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకోలేదు.

**- మమతశ్రీ, వారాసిగూడ, సికింద్రాబాద్**

## సీఎం కేసీఆర్.. మాట తప్పరు



అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నప్పటికీ కేంద్రం గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి పేద, మధ్య తరగతి ప్రజల బతుకు బారం చేస్తుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అమలు చేస్తున్నారు. మ్యానిఫెస్టోలో రూ.400 గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించడం హర్షణీయం. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట తప్పరు. తప్పకుండా నెరవేరుస్తారనే నమ్మకం మాకుంది.

**- దర్శనం లావణ్య, మాదన్నపేట**

## గ్యాస్ ధర రాయితీతో ఊరట



గతంలో కేంద్ర ప్రభుత్వం చెప్పిన గ్యాస్ సబ్సిడీ ఇప్పుడు పత్తాలేదు. మరోవైపు పెట్రోలు, డీజిల్‌లాగానే గ్యాస్ ధర కూడా తరచూ పెంచుతూనే ఉన్నారు. పేదలకు గ్యాస్ కొనుగోలులో సగం రాష్ట్ర ప్రభుత్వం భరించేలా కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం బాగుంది. రేషన్‌కార్డుపై సన్నబియ్యం ఇస్తామని ప్రకటించడం చాలా సంతోషం. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఇంకా మేలు కలుగుతుంది.

**- జి.లత, భగత్‌సింగ్‌నగర్, చింతల్**

## పేదలకు పెద్ద శుభవార్త



గ్యాస్ ధరను తగ్గించాలని ఎన్ని సార్లు కోరినా కేంద్రం స్పందించకుండా పేదలపై భారం మోపడం బాధాకరం. సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేదలకు తెల్ల రేషన్ కార్డు దారులకు రూ.400 గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామని ప్రకటించటం ఎంతో గొప్ప విషయం. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాన్ని అమలు చేయాలి. తద్వారా పేదల నెలవారీ బడ్జెట్‌పై ఎంతో ఆర్థిక భారం తప్పినట్లు అవుతుంది. సీఎం కేసీఆర్ ప్రకటన నిజంగా పేదలకు పెద్ద శుభవార్త. మునుపు ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన సీఎం కేసీఆర్‌పై మాకు సంపూర్ణ విశ్వాసం ఉన్నది.

**- శోభారాణి, మియాపూర్**

## గతంలో గ్యాస్ సిలెండర్ ధర ఎక్కువతో అవస్థలు పడ్డాం



సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉన్నది. ఇలాంటి మ్యానిఫెస్టోలు ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ప్రకటించలేదు. ఇప్పుడు రూ.1000 ఉన్న గ్యాస్ ధరను తగ్గించి సబ్సిడీ కింద రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం హర్షనీయం. ఇలాంటి ప్రభుత్వం మళ్లీ రావాలి.

**- భారతి, మహ్మద్‌గూడ, సికింద్రాబాద్**

## అందరి బంధువు కేసీఆర్



పేదల బాధలు తెలుసుకొని పరిష్కారం చూపే నేత సీఎం కేసీఆర్ మాత్రమే. ఆయన మేము అడగకుండానే ఎన్నో పథకాలు తీసుకువచ్చారు. మ్యానిఫెస్టోలో సిలిండర్ రూ.400 ఇస్తామని చెప్పడం సంతోషంగా ఉంది. ఎన్నికల తర్వాత సిలిండర్ ధర తగ్గిస్తారనే నమ్మకం మాకుంది. సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న కేసీఆర్ పక్షాన్నే మేముంటాం.

**- మంజుల యాదవ్, కుర్మగూడ, మాదన్నపేట**

## మళ్లీ కేసీఆర్‌కే ఓటు వేస్తాం



ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సమయంలో పేద ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిండు. ఆయన ఇచ్చిన మాటను నిలబెట్టేందుకు ఎంతో శ్రమించారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎన్నికల మ్యానిఫెస్టోలో గ్యాస్ సిలిండర్ ధర కేవలం రూ.400 చేయడం హర్షనీయం. జీవితాంతం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉంటాం. మా కుటుంబ సభ్యులం అదరం మళ్లీ కేసీఆర్‌కే ఓటు వేస్తాం.

**- రెహమ్మత్ బీ, వినాయకనగర్, నేరేడ్‌మెట్**

## మళ్లీ సీఎం కేసీఆర్ సర్కార్



సీఎం కేసీఆర్ గత పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదవాడి గుండెల్లో నిలిచారు. ఇప్పుడు రూ.400లకు గ్యాస్ సిలిండర్ అందించడం సంతోషంగా ఉన్నది. ఇలాంటి పథకాలు మాలాంటి పేదలకు ఎంతో ఊరటగా ఉంటాయి. పేదలకు అన్ని విధాలుగా మంచి చేస్తున్న సీఎం కేసీఆర్ సర్కార్ మళ్లీ రావాలి.

**- సత్యలక్ష్మి, వినాయకనగర్, నేరేడ్‌మెట్**

## కేసీఆర్ మేలు మర్చిపోం



రోజురోజుకు గ్యాస్ ధర పెరిగిపోతుంది. కొందామంటే పైసలు ఉండవు. కూలీ పని చేస్తే గానీ ఇల్లు గడువదు. రూ.400లకే కేసీఆర్ సర్కారు గ్యాస్ సిలిండర్ ఇస్తున్నందుకు మాకు సంతోషంగా ఉంది. పేదల బాధలు తెలుసుకున్న సీఎం కేసీఆర్ చాలా గొప్ప మనస్సుతో గ్యాస్ రేట్లు తగ్గిస్తున్నారు. కేసీఆర్ సారు సల్లగా ఉండాలి. ఆయన మేలు మర్చిపోం.

**- సబావత్ దేవి, మహేశ్వరం గ్రామం**

## గ్యాస్ ధర తగ్గిస్తామనడం సంతోషం



గ్యాస్ సిలిండర్ ధర పేదలను భయపెడుతున్నది. తిరిగి కట్టెల పొయ్యికి మారే దుస్థితి వచ్చింది. పరిస్థితిని గుర్తించిన సీఎం కేసీఆర్ రూ.400లకే సిలిండర్ అందిస్తామన్న హామీ సంతోషం కలిగించింది. మహిళలు ఈ ప్రకటనతో ఎంతో సంతోషంగా ఉన్నారు. పేదలకు ఏది కావాలో తెలిసిన నిజమైన నాయకుడు కేసీఆర్.

**- పొట్ట ముత్యాలి, వనస్థలిపురం**

## మా బాధలు తీరుతాయనే విశ్వాసం ఉంది



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలతో చాలా ఇబ్బందులు పడ్డాం. సీఎం కేసీఆర్ శుభవార్త తెలిపారు. రూ.400కే సబ్సిడీ కింద గ్యాస్ సిలిండర్ ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టడం సంతోషంగా ఉన్నది. ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ విజయం సాధిస్తారు. మా బాధలు తీరుతాయనే విశ్వాసం ఉంది.

**-వి.ఐశ్వర్య లక్ష్మి, బొల్లారం, తిరుమలగిరి**

## కనిపించే దేవుడు సీఎం కేసీఆర్



సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు కనిపించే దేవుడు. ఎందుకంటే పేదలకు ఏది అవసరమో దాన్ని అందుబాటులోకి తెస్తాడు. పేదోళ్లు ఉండేందుకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తుండు, గ్యాస్ సబ్సిడీ కింద రూ.400 ఇస్తుండు. ఇంకా ఎన్నో కొత్త పథకాలు తెస్తుండు. అందరం నిజంగా కేసీఆర్ సార్‌కు చేతులెత్తి మొక్కాలె. నాకు లాటరీలో డబుల్‌బెడ్రూమ్ ఇల్లు రావడంతో మా ఇంటిల్లి పాది ఈ ఏడాది దసరా పండుగ మంచిగ చేసుకుంటాం. ఇంట్లో కేసీఆర్ సార్ ఫొటో పెట్టుకొని రోజూ మొక్కుతాం.

**- సునీత వీరభద్రం, డబుల్‌బెడ్రూం లబ్ధిదారు, కాప్రా**

## అన్నివర్గాలకు అనుకూలమైన మ్యానిఫెస్టో



తెలంగాణ ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. ఇప్పుడు మ్యానిఫెస్టోలో కూడా చాలా విషయాలు పేదలు, మహిళలకు బాగా ఉపయోగపడుతాయి. నేరుగా ఫలితం కళ్లముందు కనిపించేది గ్యాస్‌ధర తగ్గించడం. పేదలకు రూ.400లకే సబ్సిడీ కింద గ్యాస్ ఇవ్వాలని సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం సంతోషంగా ఉన్నది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు మ్యానిఫెస్టోలోపెట్టిన హామీలు కూడా నెరవేరుస్తారనే నమ్మకం ఉన్నది.

**- చంద్రకళ, చింతల్, కుత్బుల్లాపూర్**

## సీఎం కేసీఆర్‌పై నమ్మకం ఉంది



సీఎం కేసీఆర్ మాట ఇచ్చాండే తప్పకుండా నెరవేరుస్తారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓ పక్క గ్యాస్ ధరను పెంచి పేదలను ఇబ్బందులకు గురిచేస్తుంటే.. సీఎం కేసీఆర్ ఎన్నికల తర్వాత గ్యాస్ సిలిండర్ రూ.400కే ఇస్తానని మ్యానిఫెస్టోలో చేర్చడం సంతోషంగా ఉన్నది. గతంలో సీఎం కేసీఆర్ ఏ హామీ ఇచ్చినా నెరవేర్చారు. ఈసారికూడా అధికారంలోకి రాగానే మ్యానిఫెస్టోలోని హామీలన్నీ నెరవేరుస్తారనే నమ్మకం మాకున్నది. ఇతర పార్టీలను నమ్ముకుంటే రోడ్డున పడుతాం.

**- దేవర కొండ అనుసూయ, నేదునూరు, కందుకూరు మండలం**

## గ్యాస్ సబ్సిడీతో పేదలకు మేలు



సీఎం కేసీఆర్ గ్యాస్ సబ్సిడీ రూ.400 ఇవ్వాలని మ్యానిఫెస్టోలో ప్రకటించారు. చాలా సంతోషకరం. గతంలో ఏ ప్రభుత్వాలు ఇలాంటి నిర్ణయాలు తీసుకోలేదు. సీఎం కేసీఆర్ మహిళలకు ప్రత్యేకంగా ఎన్నో మంచి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ.. పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. గ్యాస్ సబ్సిడీతో చాలా మంది పేదలకు మేలు జరుగుతుంది.

**- సులోచన, డౌటన్ బజార్, బొల్లారం**

## నిరుపేదలను గట్టెక్కిచ్చినట్టే..



గ్యాస్ సిలిండర్ నింపియ్యాలంటేనే మహిళలకు కన్నీళ్లచ్చేవి. సిలిండర్ రాగానే రూ.1000 అనగానే మాలాంటి మధ్యతరగతి, పేద మహిళల గుండె డబేల్ మనేది. సీఎం సారు రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు ప్రకటించగానే సంతోషంతో మిఠాయిలు పంచుకున్నం. నిరుపేదలను సీఎం కేసీఆర్ గట్టెక్కిచ్చినట్టే. మహిళలందరి తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

**- బి.రాజేశ్వరి, సనత్‌నగర్**